పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో రామ్మూర్తి

రేగడితండాలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రామ్మూర్తి

జఫర్‌గఢ్, అక్టోబర్ 20 : మండలంలోని ఆయా గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను స్టేషన్ ఘన్ పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి శుక్రవారం పరిశీలించారు. హిమ్మత్‌నగర్, రేగడితండా, తిమ్మంపేట. తమ్మడపల్లి(ఐ), ఉప్పుగల్లు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఆంజనేయులుతో కలిసి ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, గదులు, ఫ్యాన్‌లు ఇతరత్రా మౌలిక సౌకర్యాలను ఆర్డీవో పరిశీలించారు. సౌకర్యాలు లేని పోలింగ్ కేంద్రాల్లో వెంటనే కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఆర్ఐ అనిల్‌కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్‌లు, బీఎల్‌వోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు

'జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి'

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 20 : నవంబర్2 నుంచి 5వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే జాతీయ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళపల్లి జనార్దన్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో సముద్రాల రాజు అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు రోజువారీ కూలీ రూ.600లు చెల్లించాలని కోరారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇల్లు, సాగు భూములు, పెన్షన్లు అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకొచ్చి అమలు చేయాలన్నారు. సమావేశంలో బూర్ల యాదగిరి, పొన్న సాయిలు, గుంటి గట్టయ్య, ఎం నాగరాజు, జీవీ ఆశీర్వాదం పాల్గొన్నారు.

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందిస్తున్న వైద్యాధికారి మధుకర్‌యాదవ్

'పీహెచ్‌సీలను సద్వినియోగం చేసుకోవాలి'

రఘునాథపల్లి, అక్టోబర్ 20 : గర్భిణులు, బాలింతలు పీహెచ్‌సీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి మధుకర్‌యాదవ్ సూచించారు. మండలంలోని కోమాల్ల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రమీల, కల్పన, ఉమాదేవి, కోమల, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలించిన డీసీపీ

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 20 : నియోజకవర్గ కేంద్రంలోని బాలికల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్‌రూంను జనగామ డీసీపీ పీ సీతారాం శుక్రవారం పరిశీలించారు. స్ట్రాంగ్‌రూం వద్ద తీసుకోవలసిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, సీఐ రాజు, ఆర్ఐలు అర్జున్, రవీందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న డీసీపీ సీతారాం

కొత్తపెల్లిలో మాట్లాడుతున్న జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

సూరారంలో మాట్లాడుతున్న అన్నం బ్రహ్మారెడ్డి

సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం తథ్యం

- కడియంకు భారీ మెజార్టీ ఖాయం
- జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, అక్టోబర్ 20 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే మూడోసారి అధికారంలోకి తీసుక వచ్చి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం తథ్యమని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపెల్లిలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మంతెన కిష్టయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గర్వందుల ప్రభాకర్, జనగామ బుచ్చమ్మ నేతృత్వంలో 69మంది ఆ పార్టీలను వీడి శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి జడ్పీటీసీ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుంగ స్రవంతీనాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీటీసీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పోట్లాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే రోల్‌మోడల్‌గా నిలిపారన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరికి ఎదురేలేదని, భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు జాగిళ్లపురం యాదగిరి, వంగ శ్రీనివాస్, గాదెపాక విష్ణు, జనగాం యాదగిరి, స్వామి, కొత్తకొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలను వివరించాలి

జఫర్‌గఢ్, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరించాలని బీఆర్ఎస్ సూరారం క్లస్టర్ ఇన్‌చార్జి, ఏఎంసీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి కోరారు. మండలంలోని సూరారంలో సర్పంచ్ మేడిపల్లి రాజేశ్వరీశ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన బూత్ కమిటీ సమావేశానికి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరుపై గడపగడపకూ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుందామని బ్రహ్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు రాపర్తి యాకయ్య, మైదాసు రాజు, యాతం నర్సింహులు, మాచెర్ల శ్రీను, చీకటి శ్రీనివాస్, బానోత్ దర్గా, వంగ యాకయ్య, వంగ శ్రీనివాస్, దేవేందర్ పాల్గొన్నారు.

కడియంను లక్ష మెజార్టీతో గెలిపిద్దాం

లింగాలఘనపురం, అక్టోబర్ 20 : స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని దళితులంతా ఏకమై లక్ష మెజార్టీతో గెలిపించాలని ఎస్సీసెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ రెడపంగి సైదులు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆయన శుక్రవా రం విలేకరులతో మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో దళితులే అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. పార్టీలకతీతంగా ఏకమై కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే మూడోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకవస్తాయన్నారు. సమావేశంలో నాయకులు చాడ కుమార్, మంద రమేశ్, తాటికాయల బాబు, గడ్డమీది వెంకటస్వామి, చింత జోసెఫ్, గండి శ్రీను, జనగాం యాదగిరి, గుగ్గిళ్ల శ్రీకాంత్, పేట రాములు, కుంటి నరసయ్య, గాదెపాక విష్ణు, దాసరి నరసింహ, గండి సుకేశ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న ఎస్సీసెల్ కోఆర్డినేటర్ సైదులు

'కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న జనగాం యాదగిరి

చిల్పూరు, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి పిలుపునిచ్చారు. మండలంలోని చిన్నపెండ్యాలలో 109బూత్ ఇన్‌చార్జీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడియం శ్రీహరిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఇన్‌చార్జీలకు సూచించారు. త్వరలో స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని కో రారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి సంపత్‌కుమార్, తాళ్లపల్లి జగన్నాథం, గుంటి మల్లయ్య, తాళ్లపల్లి గంగారాజు, పేరాల రాజమౌళి, బత్తుల రాజన్‌బాబు, వేమునూరి శ్రీనివాస్, సమ్మయ్య, శ్యామ్, కిరణ్, క్రాంతికుమా ర్, యాకరాజు పాల్గొన్నారు.

'దసరాను ఆనందంగా జరుపుకోవాలి'

దసరా ఏర్పాట్లపై మాట్లాడుతున్న సర్పంచ్ సురేశ్‌కుమార్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 20 : సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ సర్పంచ్ సురేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శుక్రవారం వివిధ కులసంఘాలతో స్థానిక గ్రామ పంచాయతీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాల వారీగా వారికి బాధ్యతలను అప్పగించి, దసరా పండుగలో ఎలాంటి అవాంతరాలు జరుగకుండా ప్రతి ఒక్కరూ సం తోషంగా పండుగను జరుపుకునేలా కృషి చేయాలన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలని, ఇందుకు గ్రామ పంచాయతీ నుంచి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఉపసర్పంచ్ నీల ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి ఏదునూ రి సత్యం, వార్డు సభ్యులు గోనెల రేణుకాఉప్పలయ్య, శోభన్‌బాబు, మంగ రాజు, మాజీ ఎం పీటీసీ ఉపేందర్, గోనెల వెంకటేశ్వర్లు, గోనెల అనిల్, గుంట రాజయ్య, దొంతరబోయిన భిక్షపతి, నీల వెంకటాద్రి, చింత ఎల్లయ్య, నీల వెంకన్న, మొండయ్య పాల్గొన్నారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 20 : మండలంలోని తాటికొండ గ్రామంలో కనుకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారు సరస్వతీ మాతగా దర్శనమిచ్చారు. వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవాల నిర్వహణకు తన వంతుగా రూ.10వేలు ఆలయ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు జీడికంటి వరుణాచార్యులు, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు, అక్కనపల్లి రాములు, దామెర రాంబాబు, పోలు వికాస్, యూత్ నాయకులు పొన్నం రఘు, అక్కనపల్లి రాజు పాల్గొన్నారు.

డివిజన్ కేంద్రంతోపాటు శివునిపల్లిలో చండికా అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించారు. శివునిపల్లి వేద పండితులు శేఖర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రతి రోజు కుంకుమార్చన నిర్వహించారు. వనజకుమారి, యాదగిరి కుటుంబ సభ్యులు శుక్రవారం భక్తులకు అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు గోరంతల రాజు, కేశోజు అమరేందర్, సుతారి రాములు, గోరంతల యాదగిరి, మంగు కిరణ్, బూర్ల రాజు, కొల్లూరి నిపుణ్‌కుమార్, శంభులింగం, మశ్న అనిల్, తోట రమేశ్, దయాకర్, హర్షవర్ధన్, నీల రాకేశ్, రంజిత్ పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్తలకు విరాళం అందిస్తున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

సరస్వతీదేవిగా అమ్మవారు

జఫర్‌గఢ్, అక్టోబర్ 20 : మండలంలోని తమ్మడపల్లి(జీ) దుర్గామాత ఆలయంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శమిచ్చినట్లు ఆలయ అర్చకుడు యెల్లంభట్ల శశిధర్‌శర్మ తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.